# 32

# నాశనకారికి శ్రమ

## (యెషయా 33)

ఈ అధ్యాయమంతటికి చారిత్రాత్మక ఆధారాలు ఏవనగా క్రీ.పూ. 701లో సన్హెరీబు యూదాపై దండెత్తడము గురించినది. అష్షూరు రాజుల మోసకరమైన కుట్రలను గురించిన వివరణలు 2 రాజులు 18; 19లోను మరియు యెషయా 36; 37 అధ్యాయాల్లోను యివ్వబడినవి. కప్పము చెల్లించినప్పటికి సన్హెరీబు యూదాయ పట్టణాలను ధ్వంసం చేశాడు. అసలు యెరూషలేమునే నాశనం చేయాలన్న ఉద్దేశంతోయున్నాడు, హిజ్కియా ప్రభువును నమ్మి విమోచనకొరకు ప్రార్థించాడు, అది అనుగ్రహించబడింది.

### నాశనకారి నాశనం చేయబడతాడు (33:1-6)

దోచుకొనబడకపోయినను దోచుకొనుచుండు నీకు శ్రమ
నిన్నెవరు వంచింపకపోయినను వంచించుచుండు నీకు శ్రమ
నీవు దోచుకొనుట మానిన తరువాత నీవు దోచుకొనబడెదవు
నీవు వంచించుట ముగించిన తరువాత జనులు నిన్ను వంచించెదరు.
యెహోవా, నీ కొరకు కనిపెట్టుచున్నాము మాయందు కరుణించుము
ఉదయకాలమున వారికి బాహువుగాను
ఆపత్కాలమున మాకు రక్షణాధారముగాను ఉండుము.
మహాఘోషణ విని జనములు పారిపోవును
నీవు లేచుటతోనే అన్యజనులు చెదరిపోవుదురు.
చీడపురుగులు కొట్టివేయునట్లు మీ సొమ్ము దోచబడును
మిడతలు ఎగిరిపడునట్లు శత్రువులు దానిమీద పడుదురు
యెహోవా మహా ఘనత నొందియున్నాడు
ఆయన ఉన్నతస్థలమున నివసించుచు న్యాయముతోను నీతితోను సీయోనును నింపెను.
నీకాలములో నియమింపబడినది స్థిరముగా నుండును
రక్షణ బాహుళ్యమును బుద్ధిజ్ఞానముల సమృద్ధియు కలుగును
యెహోవా భయము వారికి ఐశ్వర్యము.

“నాశనకారి” మరియు “వంచకుడు” (1 వచనం) అను పేర్లు అష్షూరు రాజుకు యివ్వబడినవి. రాజైన హిజ్కియావద్దనుండి కప్పము పొందిన తర్వాత (2 రాజులు 18:14-16), అతడు యెరూషలేమును నాశనం చేయడానికి సాగిపోయాడు.

“యెహోవా, నీ కొరకు కనిపెట్టుచున్నాము మాయందు కరుణించుము” (2 వచనం) అనునది ఆ పట్టణ పక్షంగా ప్రజల పక్షంగా ప్రవక్త చేసిన ప్రార్థన. యెషయా యిలా అంటున్నాడు, “మేము నీ కొరకు కనిపెట్టుచున్నాము మా ప్రాణము నీ నామమును నీ స్మరణను ఆశించుచున్నది” (26:8) ఇది ఒక నిర్దిష్ట నమ్మకంతో కూడిన భావం. 25:9లో కూడ అతడు ఆశ్చర్యచకితుడైనాడు, “-ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొని యున్న

మన దేవుడు మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే, ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతుము.” ఇక్కడ మరొక మాట మాట్లాడుచున్నాడు, “ప్రతి ఉదయమున వారి బలము.” దీనికి అర్థం “బలము” అనియు “చేయి” అనియు తర్జుమా చేయబడింది. ఇదంతా దేవుని శక్తికి నిదర్శనం అంటూ యెషయా ఒక అలంకార ప్రాయంగా వాడుతున్నాడు.[1]

చీడ పురుగులు, మిడతలు పంటలను, వృక్షాలను సర్వనాశనం చేసి బీభత్సాన్ని సృష్టిస్తాయి. అదేవిధంగా అష్షూరు వారుకూడ దేశాలకు దేశాలనే సర్వనాశనం చేసేవారు. దేవునియందు నమ్మికయుంచినట్లయితే ఆయన తన కార్యాన్ని కొనసాగిస్తు అష్షూరునుండి వచ్చిన బలగాలను చీల్చివేస్తాడు, నరికివేస్తాడు అని నిశ్చయంతో ముందుకు సాగినాడు (3, 4 వచనాలు). ఎవడు ఏది విత్తతాడో ఆ పంటనే కోస్తాడు అని బైబిలు సూత్రం బోధిస్తుంది (గలతీయులకు 6:7, 8).

“దేవుడు మహా ఘనతనొందినవాడు” (5 వచనం) అంటూ యెషయా చాటుతున్నాడు. “ఘనపర్చబడుట” అనే మాటకు ఒక ప్రత్యేకతనంతరించాలన్న ఉద్దేశంతో మూల భాషాలో యిమిడ్చబడియున్నది. “... న్యాయముతోను నీతితోను సీయోనును నింపెను.” దేవుడు తన ప్రజల పక్షంగా పనిచేస్తూ తన నీతి న్యాయాలను కనపర్చుకుంటున్నాడు. యెరూషలేముతో ఈ ఆత్మీయ వాగ్దానాలకు వారు భాగా స్పంధించాలని ఆయన కోరుచున్నాడు.

యెషయా యింకా యిలా అంటున్నాడు, “నీకాలములో నియమింపబడినది స్థిరముగా నుండును రక్షణ బాహుళ్యమును బుద్ధిజ్ఞానముల సమృద్ధియు కలుగును” (6 వచనం). “స్థిరము” (*emunah*) అనే మాట మూల పదమైన “విశ్వాసం” అనే పదమునుండే తర్జుమా చేయబడినది. అంటే “నిలకడ,” “స్థిరంగా కొనసాగు” మరియు “నమ్మదగిన”[2] అని అనేక రీతులుగా అర్థమిస్తుంది. “యెహోవా భయము వారికి ఐశ్వర్యము” దేవునికి “భయపడుట” అనగా ఆయనకు చెందవలసిన గౌరమ ప్రతిష్ఠలు నిలుపడమే. దేవునియెడల సరియైన భావమును కలిగియుండుటయే సమర్పణ జీవితమునకు ఆరంభ సూత్రం. 6వ వచనంలో చెప్పబడిన లక్షణములన్నియు ప్రభువులో మాత్రమే కనుగొనగలం.

## జనములకు తీర్పు తీర్చుట (33:7-12)

వారి శూరులు బయట రోదనము చేయుచున్నారు
సమాధాన రాయబారులు ఘోరముగా ఏడ్చుచున్నారు.
రాజమార్గములు పాడైపోయెను
త్రోవను నడచువారు లేకపోయిరి
అష్షూరు నిబంధన మీరెను పట్టణములను అవమానపరచెను నరులను తృణీకరించెను.
దేశము దుఃఖించి క్షీణించుచున్నది
లెబానోను సిగ్గుపడి వాడిపోవుచున్నది
షారోను ఎడారి ఆయెను
బాషానును కర్మెలును తమ చెట్ల ఆకులను రాల్చుకొనుచున్నవి.
యెహోవా ఇట్లనుకొనుచున్నాడు – ఇప్పుడే లేచెదను
ఇప్పుడే నన్ను గొప్పచేసికొనెదను
ఇప్పుడే నాకు ఘనత తెచ్చుకొనెదను.
మీరు పొట్టును గర్భము ధరించి కొయ్యకాలును కందురు.

మీ ఊపిరియే అగ్నియైనట్టు మిమ్మును దహించి వేయుచున్నది.
జనములు కాలుచున్న సున్నపుబట్టీలవలెను.
నరకబడి అగ్నిలో కాల్చబడిన ముళ్లవలెను అగును.

7వ వచనం నుండి 9వ వచనం వరకు ఉన్న వివరణలో గమనించినట్లయితే క్రీ.పూ. 701లో సన్హెరీబు పరిపాలనలో యూదా ప్రజల దుస్థితి ఎలావుందో అన్న పరిస్థితులను గమనించవచ్చు. "సమాధాన రాయబారులు" ఎంతో మోసపర్చబడియున్నారు. వారు తమ తప్పులను తెలుసుకొని ఘోరముగా ఏడ్చుచున్నారు. అష్షూరు రాజు గురించిన సూటైన వివరణ యిక్కడ యివ్వబడింది: "... అష్షూరు నిబంధన మీరెను, ... నరులను తృణీకరించెను" (8 వచనం).

వారి శాంతి సంబంధించిన లావాదేవీలు ఎలావున్నాయో అంటూ యెషయా యిలా వివరిస్తున్నాడు, "దేశము దుఃఖించి క్షీణించుచున్నది" (9 వచనం). షారోను, బాషానులు దానిలోని సారవంతమైన రెండు ప్రాంతాలు. అక్కడ సంభవించిన ఘోర విపత్తు ఆ ప్రాంతాన్నంత భయంకరమైన చెడ్డ పరిణామాలతో కుదిపివేసింది. యుద్ధ ప్రాతిపదిక అనేది ఎప్పటికి మహా భయంకరమైంది. సామాన్య ప్రజలెంతో యిబ్బందులకు గురియవుతారు. అయినప్పటకి ప్రభువు యిలా అంటున్నాడు, "ఇప్పుడే లేచెదను ఇప్పుడే నన్ను గొప్పచేసికొనెదను ఇప్పుడే నాకు ఘనత తెచ్చుకొనెదను ..." (10 వచనం). "ఇప్పుడు" (*attah*) – అను మాట మూడు క్రియా పదములకు ముందు వాడబడి – ఎంతో భావగర్భితంగా వాడబడినది. యిది ఎంతో ప్రాముఖ్యంగా కనిపిస్తుంది.

అష్షూరువారి యొక్క అవివేకానికి మహాభయంకరమైన దుర్దశ సంభవిస్తుంది (11, 12 వచనాలు). వారు ఏమి విత్తియున్నారో అది తప్పక కోసియున్నారు సుమా!

## దేవుని యొక్క శక్తి సంపన్నతను అంగీకరించుట (33:13–16)

దూరస్థులారా, ఆలకించుడి నేను చేసినదాని చూడుడి
సమీపస్థులారా, నా పరాక్రమమును తెలిసికొనుడి.
సీయోనులోనున్న పాపులు దిగులుపడుచున్నారు
వణకు భక్తిహీనులను పట్టెను.
మనలో ఎవడు నిత్యము దహించు అగ్నితో నివసింపగలడు?
మనలో ఎవడు నిత్యము కాల్చుచున్నవాటితో నివసించును?
నీతిని అనుసరించి నడుచుచు యథార్థముగా మాటలాడుచు
నిర్బంధనవలన వచ్చు లాభమును ఉపేక్షించుచు
లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని
హత్యయను మాట వినకుండ చెవులు మూసికొని
చెడుతనము చూడకుండ కన్నులు మూసికొనువాడు
ఉన్నతస్థలమున నివసించును.
పర్వతములలోని శిలలు అతనికి కోటయగును
తప్పక అతనికి ఆహారము దొరుకును అతని నీళ్లు అతనికి శాశ్వతముగా ఉండును.

సన్హెరీబును ఓడించడంలో దేవుని శక్తి సామర్థ్యాలను గురించి చుట్టూ ప్రజలు గ్రహించగల్గినారు. "తన యొక్క పరాక్రమకార్యములను గూర్చి" తన ప్రజలు గ్రహించాలని

దేవుడు కోరుకొంటున్నాడు (13 వచనం).

"సీయోనులోయున్న పాపులు" (14 వచనం) ఎంతో క్షేమంగావున్నాము యిక మనకు దేవునితో పనిలేదు అనుకొనుచున్నారు. వారి వారి శక్తి సామర్థ్యాలు, ప్రణాళికల పై ఆధారపడి ఎంతో పూర్తి నమ్మకంతో యున్నారు. దేవుని యొక్క ప్రవక్తల సందేశాలను పెడచెవిని బెట్టినారు. "నిర్దేవులైన ప్రజలు" (*chaneph*) ఎంతో సిగ్గు విడిచి ప్రవర్తించుచున్నారు. యెరూషలేములో మతాన్ని పాటించిన ప్రజలు దేవుని యొక్క పవిత్రమైన విషయాలను ఎంతో హీనంగా తృణీకార భావంతో చూస్తున్నారు (యెషయా 9:13-17; 28:14-22). వారిలో ఎంతో "భయం వణకు పుట్టింది. ఎవడు నిత్యము దహించు అగ్నితో నివసింపగలడు?" అంటూ ఎలుగెత్తి రోదన చేస్తున్నారు.

ఇక్కడ జవాబు వెంటనే యివ్వబడుచున్నది: "నీతిని అనుసరించి నడుచుచు యథార్థముగా మాటలాడుచు" (15 వచనం). "నడచుట" అనే మాట "అతని జీవితమంతయు నీతితో జీవించే వ్యక్తిని"[3] గురించి చెప్పడానికి వాడబడు ధాతువు, నీతియుక్తమైన జీవితము జీవించే వ్యక్తి "ఎంతో నమ్మకమైన విధేయతతో కూడిన మాటలు మాట్లాడును," తనకు "అన్యాయంగా వచ్చే" రాబడిని కొట్టి పారేస్తాడు, లంచాలు తీసుకోడు, ఎవర్నయినా హతమార్చాలి అనే భావాలు ఉండవు, దుష్టత్వం నుండి తన దృష్టిని మరల్చివేసుకుంటాడు. ఈ మాటలన్ని కీర్తనలు 15 అధ్యాయం మరియు 24:1-6 భాగాలను మనకు గుర్తుచేసుకుంటాయి.

దేవుని ఆశీర్వాదాలతో ఎంతో క్షేమంగా ఎవరు నివసిస్తారో వారిని గురించి 16వ వచనం తెలియజేస్తుంది. ఇక్కడ "శిలలు" అనే పదం నొక్కి చెప్పబడనప్పటికి, ఆ పదం నిరభ్యంతరంగా ప్రజలకు ఏమని గుర్తుచేస్తుందంటే "నిత్యాశ్రయదుర్గము" (26:4).

### అలంకరింపబడిన రాజు (33:17-24)

అలంకరింపబడిన రాజును నీవు కన్నులారా చూచెదవు
బహు దూరమునకు వ్యాపించుచున్న దేశము నీకు కనబడును
నీ హృదయము భయంకరమైనవాటినిబట్టి ధ్యానించును.
జనసంఖ్య వ్రాయువాడెక్కడ ఉన్నాడు?
తూచువాడెక్కడ ఉన్నాడు?
బురుజులను లెక్కించువాడెక్కడ ఉన్నాడు?
నాగరికములేని ఆ జనమును
గ్రహింపలేని గంభీరభాషయు నీకు తెలియని అన్య భాషయు
పలుకు ఆ జనమును నీవికను చూడవు.
ఉత్సవకాలములలో మనము కూడుకొనుచున్న సీయోను పట్టణమును చూడుము
నిమ్మళమైన కాపురముగాను
తియ్యబడని గుడారముగాను నీ కన్నులు యెరూషలేమును చూచును
దాని మేకులెన్నడును, ఊడదీయబడవు దాని త్రాళ్లలో ఒక్కటియైనను తెగదు.
అచ్చట యెహోవా ప్రభావముగలవాడై
మన పక్షముననుండును, అది విశాలమైన నదులును కాలువలును ఉన్న స్థలముగా ఉండును
అందులో తెడ్ల ఓడ యేదియు నడువదు
గొప్ప ఓడ అక్కడికి రాదు.

యెహోవా మనకు న్యాయాధిపతి
యెహోవా మన శాసనకర్త యెహోవా మన రాజు
ఆయన మనలను రక్షించును.
నీ ఓడత్రాళ్లు వదలిపోయెను
ఓడవారు తమ కొయ్య అడుగును దిట్టపరచరు
చాపను విప్పి పట్టరు కాగా విస్తారమైన దోపుడు సొమ్ము విభాగింపబడును
కుంటివారే దోపుడు సొమ్ము పంచుకొందురు
నాకు దేహములో బాగులేదని అందులో నివసించు వాడెవడును అనడు
దానిలో నివసించి జనుల దోషము పరిహరింపబడును.

దేవున్ని అంగీకరించువారంతా ఈ వాక్య భాగంలోని అద్భుతమైన సంఘటనలను ఎదుర్కొనడానికి సిద్ధంగావుంటారు: "అలంకరింపబడిన రాజును నీవు కన్నులారా చూచెదవు" (17 వచనం). "రాజు" అనబడినవాడు దేవుడైనా అయ్యుండాలి లేదా మెస్సీయాయైనా అయ్యుండాలి. ఈ వచనం ప్రాముఖ్యంగా ఆత్మీయ రాజ్యం గురించి మాట్లాడుతుంది. అంతేగాని, హిజ్కియా పరిపాలన కాలంలో యెరూషలేములో ఉన్న పరిస్థితులను గురించి మాట్లడడం లేదు, John N. Oswalt యిలా అంటున్నాడు, "సన్హెరీబు నుండి వస్తున్న విమోచనను గురించి నీ వాస్తవాన్ని ఆధారం చేసుకుంటూ, రాబోవుచున్న అసలైన విమోచనను గురించి ప్రవక్త మాటలాడుచున్నాడు."[4]

"వణుకు" (18 వచనం) అనే వారి భయభ్రాంతులంగా ఎంతో కాలం కొనసాగవు. ఎంతో "ఖఠినంగా మాట్లాడే" వారి మాటలకు వారు ఉపయోగించే భాష వారికి అర్థం కానేకాదు, వారికి వీరు భయపడనే భయపడరు. అష్షూరీయులనుండి విమోచన అనే దాన్ని యెషయా ఈ మాటల్లో సూచించాడు, "ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును" (హెబ్రీయులకు 12:22). అతడు "నిశ్చలమైన రాజ్యమును" గురించి (హెబ్రీయులకు 12:28) చెబుతున్నాడు.

"అచ్చట యెహోవా ప్రభావముగలవాడై మన పక్షముననుండును" (21 వచనం). ఈ సందర్భంగా అతడు ఓడల గురించి మాట్లాడుచున్నాడు. ఆయనే మన "న్యాయాధిపతిగా," "శాసనకర్తగాను," "మన రాజు" గావున్నాడు (22 వచనం). ఈ మూడు బిరుదులు ఎందుకివ్వబడినవనగా ఆయన అనుగ్రహించు విమోచన, రక్షణ అంత గొప్పది కాబట్టి. త్వరలో ఏదో ఊహించలేని విజయం రాబోతుందని 23వ వచనం చెబుతుంది.

ఈ మనోహరమైన ఈ దర్శనం గురించిన ఆత్మీయ నిరీక్షణను ఎంతో వివరణాత్మకంగా యెషయా యిలా వివరిస్తు ముగిస్తున్నాడు, "దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును" (24 వచనం). ఈ గొప్ప వైద్యుడు ఎంతో గొప్ప స్వస్థతను, క్షమాపణను తీసుకొనివస్తాడు (మార్కు 2:17).

సూచనలు

[1]యెషయా 30:30; 40:10; 51:5, 9; 52:10; 62:8. [2]Edward J. Young, *The Book of Isaiah,* vol. 20, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 408. [3]Ibid., 418-19. [4]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 603.

## ❖❖❖ దహించు అగ్నితో నివసించుట ❖❖❖
## (33:14-16)

గొప్ప విపత్తు సంభవిస్తుంది అంటున్నాడు యెషయా. ఈ విధంగా అతడు ప్రకటించడం, అష్షూరు పై రాబోవు నాశనం గురించి వివరిస్తున్నాడని గ్రహించగలం. ఈ విపత్తు సంభవించిన తర్వాత అనేకులు సర్వశక్తిమంతుడగు దేవుని శక్తి గురించి గ్రహించి ఒప్పు కుంటారు. యెషయా యిలా అంటున్నాడు, "దూరస్థులారా, ఆలకించుడి నేను చేసినదాని చూడుడి. సమీపస్థులారా, నా పరాక్రమమును తెలిసికొనుడి" (13 వచనం). ఇది ఎలాంటి సమయంగా పరిణమిస్తుందంటే పాపులు మహా గొప్ప భయంతో గజగజ వణికిపోతున్న ఎంతో భయంకర సమయంగా ఆసన్నమవుతుంది, భయం వారిని ఆవరిస్తుంది (14ఎ వచనం). ఈ భయంకర విపత్తును వారు అనుభవిస్తూ ఎంతో నిస్సహాయతతో యిలా అరుస్తారు, "మనలో ఎవడు నిత్యము దహించు అగ్నితో నివసింపగలడు? మనలో ఎవడు నిత్యము కాల్చుచున్నవాటితో నివసించును?" (14బి వచనం).

మానవాళిపట్ల దేవుడు కనికరించే తండ్రియైనా అయ్యుంటాడు లేదా దహించు అగ్నియైనా అయ్యుంటాడు. దేవుడు మనకు ఏమై ఉండవలెనో అనునది ప్రతి వ్యక్తి తనకైతాను నిర్ణయించుకోవలెను. అష్షూరు వారు దేవుని చిత్తాన్ని తృణీకరించియున్నారు కాబట్టి ఆయన వారికి దహించు అగ్నియైయున్నాడు "మనలో ఎవడు నిత్యము అగ్నితో జీవించగలడు?" అని వారు అరుస్తారు.

దేవుని యొక్క మాటలను యెషయా వెంటనే జవాబుగా యిచ్చుచున్నాడు. అతడిలా అంటున్నాడు, "నీతిని అనుసరించి నడుచుచు యథార్థముగా మాటలాడుచు నిర్బంధనవలన వచ్చు లాభమును ఉపేక్షించుచు లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని హత్య అను మాట వినకుండ చెవులు మూసికొని చెడుతనము చూడకుండ కన్నులు మూసికొనువాడు ఉన్నతస్థలమున నివసించును" (15 వచనం).

అతడిస్తున్న జాబితా కీర్తనల 15 నుండి 24 అధ్యాయాల్లో ఉన్న జాబితాకు సరిసమానంగా ఉంటుంది. ఈ జాబితాలన్ని ఎంతో సూచక ప్రాయమైనవై ఉంటున్నవి కాని వృథాగా యివ్వబడినవి కావు. ఆ జాబితాలన్ని మన జీవితాలు మనం ఎలా జీవించాలి అన్నదాన్ని సూచననిచ్చినట్టుగా ఉన్నవి. తద్వారా ఆయన మనలను ఆశీర్వదించి సంరక్షించడానికి అంగీకృతమైనవిగా ఉంటున్నాయి. ఆ విధంగా జీవించేవారు ఎలా వుంటారని యెషయా చెబుతున్నాడంటే, "పర్వతములలోని శిలలు అతనికి కోటయగును తప్పక అతనికి ఆహారము దొరుకును అతని నీళ్లు అతనికి శాశ్వతముగా ఉండును" (16 వచనం). ఇంకో విధంగా చెప్పాలంటే అలాంటి ప్రజలను దేవుడు ఈ విపత్తులన్నింటినుండి రక్షిస్తాడు అని. ఎలాంటి అపాయానికి వారు గురికారు సుమా.

ఈ జాబితాను జాగ్రత్తగా గమనించండి. మీకై మీరు ప్రశ్నించుకోండి, "నేను గనుక ఆ సమయంలో ఉంటే ఆ అగ్నిని నేను తప్పించుకొనియుండేవాడినా?" దేవున్ని సంతృప్తి

పర్చగలిగే వారియొక్క గుణలక్షణాలు ఎలావుంటాయి?

*"అతడు నీతి మార్గంలో నడుస్తాడు."* తన ముందు తన తోటివారి ముందు నీతియుక్తంగా జీవించాలని దేవుడు ఒక వ్యక్తిని కోరుకుంటాడు. దేవుని యొక్క నీతితో అతని జీవితం ముడిపడియుండాలి. అతడు ఒకే ఒక కారణమునుబట్టి నీతి నియమాలతో జీవిస్తాడు: కారణమేంటి? అతడు నీతిమంతుడైన వ్యక్తి కాబట్టి.

*"అతడు ఎంతో నిజాయితీ పరుడు."* అతడే మాట చెప్పినా దానికి కట్టుబడివుంటాడు. అతడు నమ్మదగినవాడు మాటకు కట్టుబడియుంటాడు. తన నీతిమంతమైన హృదయాన్నుండి మాట్లాడతాడు. అతని హృదయంలోని ఏ మాటలు ఉన్నవో అవే బయటికొస్తాయి.

*"అతడు "అన్యాయంగా వచ్చే లాభాన్ని స్వీకరించడు."* అతని అనుదిన జీవితంలో అతని నీతి నిజాయితీ బయటపడుతుంది. అన్యాయంగా డబ్బు సంపాదించే నీఛమైన పనికి అతడు ఒడిగట్టడు, క్రొత్త నిబంధనలో పౌలు అలాంటి ఆదేశాన్నే యిచ్చాడు: "అపవాదికి చోటియ్యకుడి దొంగిలువాడు ఇక మీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను" (ఎఫెసీయులకు 4:28).

*"అతడు లంచం తీసుకోకుండ ఆ పాపాలు తన చేతులకు అంటకుండ చూచుకునేవాడు."* ఎవరైనా పొరపాటున లంచం యివ్వడానికి ప్రయత్నిస్తే అది ఒక కాలుచున్న నిప్పు అంటూ తిరిగి పారేస్తాడు, అది ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, ఎంతో విలువైనదైనప్పటికి అతడు దాన్ని త్రోసివేస్తాడు, అతడు సత్యంగా సత్యమార్గంలో నడవాలని కోరుకున్నాడు గనుక అతన్ని ఎవరు కూడ దారి మళ్ళించలేరు.

*"అతడు రక్తం చిందించడం అనే మాటను పెడచెవిని పెడతాడు."* ఎవరైనా చెడ్డ విషయాలను చేయాలని చెబుతుంటే వినవే వినడు. అవతలవాణ్ణి పడగొట్టాలంటూ ఎవడైనా పన్నాగాలుపన్నుతుంటే అతనికి యిష్టం లేనే లేదు. ఎవడైనా అవతలవాణ్ణి గురించి చాడీలు చెబుతుంటే వినవే వినడు.

*"అతడు చెడును చూడకుండ కళ్ళుమూసుకుంటాడు."* చెడు చూడకుండ తన కళ్ళద్వారాలను మూసుకుంటాడు. తప్పును చూడడానికి యిష్టపడడు. చెడును చూడడమంటే దానిపై తన ధ్యానాన్ని నిలపడమే అవుతుందంటాడు. అందుకు నిరాకరిస్తాడు.

ఈ ఆరు లక్షణములద్వారా ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వమంతా నిండుకుంటుంది. అంటే, అతని పాదాలు, కళ్ళు, చేతులు, నాలుక, చెవులు, చివరకు హృదయం కూడ పాపానికి దూరమైనట్లు అర్థం. నీతి యుక్తంగా జీవితం జీవించడమంటే అది మనిషిని ఆపాదమస్తకంగా ప్రభావితం చేస్తుంది. దేవుడు హృదయంతో ప్రారంభించి ముందుకు కొనసాగిస్తాడు. ఎప్పుడైతే హృదయమనేది మంచివైపుకు మళ్ళుతుందో అది నాలుకే, పెదాలు, చేతులు, చెవులు మరియు పాపాలను అన్నింటిని భక్తి భావంతో కప్పివేస్తుంది.

ఈ మనిషి దేవుని మనిషి, దేవుడే యితనికి జవాబుదారి. ఆయన బలమైన నిశ్శిలల వెనుకే అతని దాచి, ఎత్తైన స్థలాల్లో అతనికి హాని కలుగకుండ తన బలమైన హస్తాలతో మోసుకొని కాపాడతాడు, ఇక అతనికి కావలసిన ఆహారాన్ని, మంచి నీటిని సమృద్ధిగా కుమ్మరిస్తాడు.

## ❖❖❖ కృపకొరకు ప్రార్థన వేడుకోలు ❖❖❖

## (33:2-9)

2వ వచనం దేవునికి ఆయన ప్రజల యొక్క మనోహరమైన ప్రార్థన. బహుశ యెషయా మరియు అతనితో కూడయున్న కొందరు ప్రజలు దేవుని కరుణకొరకై చేసుకున్న వేడుకోలు. ఇదంతా అష్షూరు వారి దండయాత్ర వెనుకవున్న తతంగం. యూదాకు ఉన్నదంతయు దోచుకొనబడింది. నిబంధనను ఉల్లంఘించి యూదా పైకి లేచిన అష్షూరు రాజును గురించి 8వ వచనం ప్రస్తావిస్తుంది.

9వ వచనంలో అనేక ప్రాంతాల గురించి వ్యక్తం చేస్తుంది. లెబానోను పర్వత శ్రేణిలో ఫెనికే భూభాగంలో ఉత్తరంగా లెబానోను దేశమున్నది. పాలస్తీనా తీర ప్రాంతంగా షారోనువున్నది. భాషాను గలలియకు ఎత్తైన ప్రాంతపీఠ భూమిలోయున్నది, దాన్నే ఈ రోజున గోతాను శిఖరములు అని పిలువబడుచున్నవి. అది స్వాస్థ్యముగా మనష్షే గోత్రానికి పంచిపెట్ట బడిన భూభాగము. మధ్యధరా సముద్రము అంచువరకు గలిలయను సమరయను కర్మెలు అను పర్వతము విభజించినట్లు నడుమ నిలుస్తుంది. మధ్య ప్రాతంలో ఈ సరిహద్దులు ఎంతో సుపరచిత గుర్తుగా మిగిలిపోతాయి.

## ❖❖❖ ప్రభువు యొక్క ప్రత్యుత్తరం ❖❖❖

## (33:10-24)

దేవుడు తన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సంసిద్ధంగా ఉన్నాడు. ఆయన తన ప్రజల పక్షంగా జోక్యం చేసుకుంటూ వారి శత్రువులను సమూల నాశనం చేయడానికి పూనుకుంటున్నాడు.

12 నుండి 14 వచనం వరకు దేవుడు దహించు అగ్నిగా నిల్చి ప్రతిమలు బుగ్గిపాలుచేయడం పట్టణం అగ్నితో నిత్యము దహింపబడడమును గూర్చి వివరించబడినది.

15 మరియు 16 వచనాలు కీర్తనలు 15వ అధ్యాయము యొక్క సంస్మరణం. అది “నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపతగినవాడెవడు” అంటూ చెప్పుతుంది.

తర్వాత యెషయా యిలా అంటున్నాడు, “అలంకరింపబడిన రాజును నీవు కన్నులారా చూచెదవు బహు దూరమునకు వ్యాపించుచున్న దేశము నీకు కనబడును” (17 వచనం). NASB ప్రచురణ “రాజు” అనే పదన్ని పెద్దక్షరాలతో వ్రాస్తు ఆయన దైవత్వాన్ని వ్యక్తపర్చుచున్నది.

తమ వద్ద ఎన్ని ఆయుధాలున్నవో, కోటబురుజులున్నవో యూదావారు లెక్క వేసుకుంటున్నారు (18 వచనం). వారు అష్షూరు వారితో యుద్ధం చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు.

అష్షూరువారు వచ్చినప్పుడు వారికి మొదట్లో హెబ్రీ భాషగాని, అరామిక్ భాషగాని

మాట్లడడం రాదు. ప్రజలు కూడ వారిని అర్థంచేసుకోలేదు, అసలు ఏం చేయాలో వారికి తోచలేదు (19 వచనం). అందుచేత ఆ దండయాత్ర యింకా భయోత్సాహంగా పరిగణించింది. ఎలాగైతేనేం అష్షూరువారు చెత్తాచెదారం భాషను పట్టణంలో మాట్లాడడం ఎక్కువకాలం కొనసాగలేదు.

తర్వాత వచనాల్లో (20–23 వచనాలు) శత్రుత్వం తలెత్తినట్లు కనిపిస్తుంది. యూదా శత్రువులు ఎంతో హీనమైన పరిస్థితుల్లోవున్నారు. ఈ యుద్ధంలో నెగ్గలేరని అష్షూరు వారితో దేవుడు చెబుతున్నాడు.

యూదాకు ఎంతో అనుకూలమైన సందేశం దేవుని యొద్దయున్నది: “నాకు దేహములో బాగులేదని అందులో నివసించువాడెవడును అనడు; దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును” (24 వచనం). ముగింపులో యెషయా ఈ విధంగా మాట్లాడుతూ చక్కగా ముగిస్తున్నాడు.